రామాలయంలో సామూహిక మంగళహారతులు ఇస్తున్న మహిళలు

ఘనంగా తిరుప్పావై వేడుకలు

మరిపెడ, జనవరి 1: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సీతారామాలయంతోపాటు ఎర్రర్ల, ఎల్లంపేట, నీలికుర్తి గ్రామాల్లోని వైష్ణవ ఆలయాల్లో తిరుప్పావై వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేకువజామున మహిళా భక్తులు ఆండాల్ పల్లకీ సేవ చేపట్టి ప్రవచనాలు పఠిస్తున్నారు. గంట్ల రంగారెడ్డి, వుల్లి శ్రీనివాస్, వుల్లి రాంబాబు, వీ బుచ్చిరామయ్య, గర్రెపల్లి కాంతారావు పాల్గొన్నారు.

17 వరకు ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు గడువు

మహబూబాబాద్ రూరల్, జనవరి 1 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో బీఏ, బీకామ్, బీఎస్సీ సెమిస్టర్ పరీక్షల ఫీజును విద్యార్థులు ఈ నెల 17లోగా చెల్లించాలని అభ్యాసకుల సహాయ కేంద్రం సమన్వయకర్త సీహెచ్ మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. మూడో సెమిస్టర్ పరీక్షలను ఫిబ్రవరి 2 నుంచి 22 వరకు, ఐదో సెమిస్టర్ పరీక్షలను ఫిబ్రవరి 26 నుంచి మార్చి 3 వరకు నిర్వహిస్తామన్నారు. సమాచారం కోసం 7382929705 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

మహబూబాబాద్ రూల్, జనవరి 1: జమాండ్లపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె లింగమూర్తి లక్ష్మీ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దుంపేటి తిరుపతి కవిత దంపతులు, బాబురావు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కురవి వీరభద్రస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

కురవి, జనవరి 1: మండల కేంద్రంలోని కురవి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది.

వీరభద్ర స్వామి దర్శనం కోసం క్యూలో భక్తులు

నెల్లికుదురు తొలి ఎంపీపీ రామనర్సమ్మ మృతి

నెల్లికుదురు, జనవరి 1: మండల తొలి ఎంపీపీ, మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన అనుమాండ్ల రామనర్సమ్మ(85) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. రామనర్సమ్మ 1987లో నెల్లికుదురు తొలి మహిళా ఎంపీపీగా ఎన్నికయ్యారు. కొద్దిరోజులుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

దళితబంధు పథకాన్ని కొనసాగించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 1 : దళితుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని కొనసాగించాలని ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కోండ్ర ఎల్లయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని కేటీఆర్‌నగర్ కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులు అన్నిరంగాల్లో రాణించాలనే ప్రధాన లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఆర్థిక ప్రగతికి దళితబంధు ఎంతో ఉపయోగపడిందన్నారు. రెండో విడుత నియోజకవర్గాల వారీగా గత అసెంబ్లీ ఎన్నిక ముందు లబ్ధిదారులను ఎంపిక చేశారని, సీఎం రేవంత్‌రెడ్డి తగిన బడ్జెట్ కేటాయించి వారికి న్యాయం చేయాలన్నారు. పులి శ్రీను, రవి, కోండ్ర శ్రీను, సురేశ్, యుగేంధర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కోండ్ర ఎల్లయ్య

ఘనంగా ఎంపీ కవిత బర్త్‌డే వేడుకలు



ఎంపీ క్యాంపు కార్యాలయంలో చండీయాగం చేస్తున్న ఎంపీ కవిత కుటుంబ సభ్యులు, హాజరైన బీఆర్ఎస్ నాయకులు

- క్యాంపు కార్యాలయంలో చండీయాగం, అరుణహోమం
- నిరుపేదలకు అన్నదానం

మహబూబాబాద్ రూరల్, జనవరి 1: మహబూబాబాద్ పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి చండీయాగం, అరుణహోమం నిర్వహించారు. అనంతరం మానుకోట పార్లమెంట్ పరిధిలోని పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆమెను కలిసిపుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాసంఘాల నాయకులు, టీచర్లు, లాయర్లు, ప్రముఖులు చండీయాగంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలు, పేదలకు అన్నదానం చేశారు.

పీహెచ్‌సీలో రోగులకు పండ్ల పంపిణీ

నెల్లికుదురు/ఇనుగుర్తి : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత జన్మదిన వేడుకలను కవితమ్మ యువసేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వట్లు పంపిణీ చేశారు. కవిత పుట్టిన రోజును పురస్కరించుకుని నైనాలకు చెందిన ఉపేందర్ నెల్లికుదురు బస్టాండ్‌లో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కవితమ్మ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కొయోడి వెంకటేశ్వర్లుగౌడ్, నాయకులు కనకం మహేందర్, బత్తిని అజయ్‌గౌడ్, పొన్నం రాము, బాలాజీనాయక్, కాటమల్ల సతీశ్, గొడుగు రామకృష్ణ పాల్గొన్నారు. ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బైరువినయ్‌గౌడ్ మహబూబాబాద్ పట్టణంలో ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎంపీ కవితను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

అంతా రామమయం

- గడప గడపకూ శ్రీరామచంద్రుడి అక్షింతలు
- గ్రామాల్లో మార్మోగుతున్న జై శ్రీరామ్ నినాదం

మహబూబాబాద్ రూరల్, జనవరి 1 : ప్రస్తుతం ఎక్కడ చూసినా శ్రీరామచంద్రుడి నామ స్మరణమే కనిపిస్తున్నది. అయోధ్యలో శ్రీరామచంద్రుడి విగ్రహ ప్రతిష్ఠ, కల్యాణంలో భాగంగా శ్రీరామచంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి శ్రీరాముని అక్షింతలు చేరాయి. ట్రస్ట్ బాధ్యులు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ అక్షింతలను అందచేస్తున్నారు. భారీగా ఊరేగింపులు చేస్తున్నారు. ప్రజలు మంగళహారతులను పట్టి ఆహ్వానిస్తున్నారు. గ్రామాల్లోని ఆలయాల్లో పూజారులకు శ్రీరాముడి అక్షింతలను అందజేస్తున్నారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాలకు వచ్చిన ప్రతి ఒక్కరికీ శ్రీరామచంద్రుడి అక్షింతలను అందజేశారు. ఒకవైపు అక్షింతల పంపిణీ.., మరోవైపు శోభాయాత్రలు.. జై శ్రీరామ్ నినాదాలతో పల్లెలు, పట్టణాలు మార్మోగుతున్నాయి. ప్రధానంగా అన్ని వార్డులో శ్రీరామచంద్ర ట్రస్ట్ సభ్యులు ప్రతి ఇంటి ఎదట జై శ్రీరామ్ అని వాల్ రైటింగ్‌ను రాయించారు.

భక్తులకు శ్రీరాముడి అక్షింతలు

నర్సింహులపేట: మండలంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంతోపాటు పెద్దనాగారం బ్రహ్మంగారి దేవాలయంలో అయోధ్య అక్షింతలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా హోలి, లింగ్యా, జహుర్‌నాయక్ పాల్గొన్నారు.

శ్రీరామచంద్రస్వామి అక్షింతలు అందజేత

మహబూబాబాద్ రూరల్: శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను పట్టణంలో ఇంటింటికీ అందజేస్తున్నారు. ఈ క్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, ఎంపీ మాలోత్ కవితకు అక్షింతలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మాలే యోగేశ్వర్‌రావు, సునీత, శ్రీనివాస్, సదాశివుడు, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని వినతి

గార్ల: గార్ల రైల్వే స్టేషన్‌లో ఇంటర్ సిటీ, శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవితకు వినతి పత్రం అందజేశారు. ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పానుగంటి రాధాకృష్ణ, ఈశ్వర్‌లింగం, రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ కవితకు శ్రీరామచంద్రస్వామి అక్షింతలు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

తొర్రూరులోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి ఝాన్సీరెడ్డికి తినిపిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, జనవరి 1: ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం తొర్రూరు పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, నూతన ఉత్సాహంతో అన్ని రంగాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నారు. నాయకులు, ప్రజలందరూ పుష్పగుచ్ఛాలకు బదులుగా నోట్ పుస్తకాలు, మొక్కలు తేవడం సంతోషంగా ఉందన్నారు. మమ్మల్ని కలవడానికి వచ్చే ప్రతి ఒక్కరూ పుష్పగుచ్ఛాలకు బదులుగా మొక్కలు, పుస్తకాలు తీసుకురావాలన్నారు. బహుమతుల రూపంలో వచ్చే పుస్తకాలు, విద్యార్థులు ఉపయోగపడే వస్తువులు వస్తే పేద విద్యార్థులకు అందజేస్తామన్నారు.

యంగ్‌స్టార్ యూత్ అధ్యక్షుడిగా అనిల్ ఎన్నిక

ఇనుగుర్తి, జనవరి 1 : మండలంలోని చిన్నముప్పారం యాదవ్ యంగ్ స్టార్ యూత్ -2024-25 నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నట్లు యూత్ మాజీ అధ్యక్షుడు సూరబోయిన యాకన్న ఒక ప్రకటనలో తెలిపారు. యూత్ అధ్యక్షుడిగా బోల్ల అనిల్, ఉపాధ్యక్షుడిగా మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా కే ఉమేశ్, కార్యదర్శి ఇడుపు వేణు, కోశాధికారిగా జక్కుల యాకన్న, ప్రధాన సలహాదారులుగా నర్రా యాకాంబ్రం, జీ రాజుకుమార్‌ను ఏకగ్రీవంగా తెలిపారు.

నూతన యూత్ కమిటీ సభ్యులు

బాధిత కుటుంబానికి పరామర్శ

చిన్నగూడూరు జనవరి 1 : మండలంలోని విస్సంపల్లి గ్రామానికి చెందిన కొమ్ము ఉప్పలమ్మ (50)సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఉప్పలమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో బొమ్మ వెంకన్న, మక్క వెంకన్న, బాబు, శ్రీను, శరత్, మధు గ్రామస్తులు ఉన్నారు.

రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న బీజేపీ

సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

తొర్రూరు, జనవరి 1: రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న బీజేపీని ఓడించాలని సీపీఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం సీపీఎం తొర్రూరు మండల విస్తృతస్థాయి సమావేశాన్ని కంతాయపాలెం గ్రామంలో గ్రామ కార్యదర్శి మార్క సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశ సమగ్రతను కాపాడడమే తమ ధ్యేయమని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసిందని విమర్శించారు. మతం ప్రాతిపదికన దేశాన్ని పాలించాలని చూస్తున్నదని, ఇది లౌకిక ప్రజాస్వామ్యానికి ఆటంకమన్నారు. దేశ ప్రధాని మతపరంగా రామ మందిరాన్ని స్వయంగా తానే మీద వేసుకోవడమంటే రాజ్యాంగాన్ని అవమానించడమేనని, మత తత్వ శక్తులకు వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, సోమిరెడ్డి, దర్గయ్య, సాయిమల్లు, బోరా స్వామి, కంతాయపాలెం గ్రామ ఉప సర్పంచ్ గజ్జి రామ్మూర్తి, శంకర్, ఎల్లయ్య, మమత, మణేమ్మ, ప్రమీల, సోమలక్ష్మి పాల్గొన్నారు.

గిరిజనేతరులకు హక్కులు కల్పించాలి

- బీసీ సంఘాల నాయకులు జలేంద్రాచారి, వెంకన్న, గోవర్ధన్
- రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

బయ్యారం, జనవరి 1 : దశాబ్దాలుగా ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనేతరులకు హక్కులు కల్పించాలని బీసీ సంఘాల నాయకులు చేరాల జలేంద్రాచారి, మందటి శ్రీనివాస్, చల్లా గోవర్ధన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో బీసీ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాతముత్తాతల కాలం నుంచి ఏజెన్సీలో నివాసముంటున్న గిరిజనేతరులను పాలకులు ఓటుబ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని, తమ సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదన్నారు. ఏజెన్సీలో గిరిజనేతరులకు హక్కులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, భూ హక్కులు కల్పించి, పోడు పట్టాలు ఇవ్వాలని, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజనేతరులైన ఎస్సీ, బీసీ, ఓసీ, మైనారిటీ కులాల వారికి గిరిజనేతరులతో సమానంగా హక్కులు కల్పించాలని కోరారు. హక్కుల సాధనే లక్ష్యంగా చేపట్టిన దీక్షకు ప్రజా సంఘాలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, యువత పెద్ద ఎత్తున మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూనె యాకయ్య, బసవయ్య, నారాయణ, డీ శ్రీనివాస్, వెంకటమల్లు, సుధాకర్, లక్ష్మయ్య, బుచ్చయ్య, అఖిల్, మురళి, సంతోష్, లింగయ్య, నరేశ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీవించటానికే జీవితం..

మహబూబాబాద్ రూరల్, జనవరి 1 : జీవితమేని జీవించడానికేనని, ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడొద్దని, ఎన్ని కష్టాలు ఎదురైనా ధైర్యంతో ముందుకుసాగాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆత్మహత్యలకు ప్రయత్నించే వారికి మానసిన ధైర్యాన్ని కల్పించాలని, మేము ఉన్నామనే భరోసానివ్వాలన్నారు. అనంతరం ఆత్మహత్యల నివారణ కరపత్రాలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సాగర్, మురళి, శ్రీనివాస్, సాంబమూర్తి, కిరణ్ పాల్గొన్నారు.

కరపత్రాలతో ప్రతిజ్ఞ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

అయ్యప్ప నగర సంకీర్తన

ఇనుగుర్తి, జనవరి 1 : అయ్యప్ప మాలధారులు సోమవారం మండలంలోని చిన్ననాగారంలో మణికంఠస్వామిని ఊరేగించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం అయ్యప్ప నగర సంకీర్తనతో గ్రామం మార్మోగింది. స్వాములు బొమ్మెర సంపత్, వడపెల్లి కొండయ్య, కుంభం మధుకర్, కరుణాకర్, ఎల్లయ్య, సాయి, శ్రీను, రాజిరెడ్డి పాల్గొన్నారు.

నగర సంకీర్తనలో మాలధారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అమ్మబడును

★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర: 8328620934.
NTW-321540

CHANGE OF NAME

★I, PENDEM SAVITRI, R/o. H.No: 4-77, LICCLY, VIDYARANYAPURI, WARANGAL- 506009, T.S CHANGED MY NAME AS PONNALA SAVITHRI W/o. POLLALA SHYAMSUNDER
NT-319311

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

న్యూ ఇయర్ జోష్

అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : జిల్లావ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. అర్ధరాత్రి 12 గంటలు కాగానే జనం ఇండ్ల నుంచి బయటకు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మిఠాయిలు పంచడంతోపాటు పటాకులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. 2024ను స్వాగతిస్తూ ఇంటి ముంగిళ్లలో మహిళలు ముగ్గులు వేశారు. పాత ఏడాదికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువత నృత్యాలు అలరించాయి. తొర్రూరు డివిజన్ కేంద్రంతో పాటు మండలంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. పట్టణంలో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నగూడూరు మండల కేంద్రంతోపాటు ఉగ్గంపల్లి, విస్సంపల్లి, జయ్యారం, గుండంరాజుపల్లి గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఉగ్గంపల్లిలో బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రెడ్యాను కలిసిన వారిలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మరిపెడ ఎంపీపీ, అరుణ, జడ్పీటీసీ శారద, మున్సిపల్ చైర్పర్సన్ సిందూరారవికుమార్, అచ్యుతరావు, వెంకన్న ఉన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎస్సై క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్రోలింగ్‌ను నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ సోమవారం మహిళలు తమ ఇంటి ముంగిళ్లలో ముగ్గులు అలరించాయి. దంతాలపల్లి మండలంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో ఎస్సై రమేశ్‌బాబు కేక్ కట్ చేశారు. నర్సింహులపేట మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి, శివాలయంలో భక్తులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలి : ఎస్పీ సంగ్రామ్ సింజీ పాటిల్

మహబూబాబాద్ రూరల్: ప్రతి పోలీస్ అధికారి నూతన లక్ష్యాన్ని నిర్దేశించుకొని పని చేయాలని ఎస్పీ సంగ్రామ్ సింగ్‌జీ పాటిల్ సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్‌కట్ చేసి పోలీస్ అధికారులకు పంచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గడిచిన సంవత్సరం పోలీస్‌శాఖ నూతన సాంకేతికతతో పూర్తిస్థాయిలో విధులు నిర్వర్తించిందన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ప్లాన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: కేక్ కట్ చేస్తున్న ఎస్పీ సంగ్రామ్ సింగ్‌జీ పాటిల్

విద్యార్థినులకు కరాటే నేర్పిస్తున్న మాస్టర్ భూక్యా శ్రీను

కరాటేతో ఆత్మ రక్షణ

హీరో సుమన్ నాకు ఆదర్శం

హీరో సుమన్ నాకు ఆదర్శం. హీరో సుమన్ సహకారంతో కరాటే నేర్చుకున్న. ఇప్పుడు విద్యార్థినులకు నేర్పిస్తున్నా. కరాటే నేర్చుకోవడం వల్ల విద్యార్థినుల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. ఎలాంటి ఘటనలైనా ఎదుర్కొంటామని ధైర్యం వస్తది. మూడు నెలలు వరకు విద్యార్థినులకు శిక్షణ అందిస్తాం. విద్యార్థినులు ఆసక్తి గా నేర్చుకుంటున్నారు.

–కరాటే మాస్టర్, భూక్యా శ్రీను

ప్రతి విద్యార్థినికి కరాటే అవసరం

కరాటే ప్రతి విద్యార్థినికి అవసరం. పాఠశాలల్లో విద్యార్థినులకు కరాటేలో శిక్షణ ఇవ్వడం మంచి నిర్ణయం. కరాటే శిక్షణకు ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తున్నారు. కరాటే మాకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్నది. మా తల్లిదండ్రులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

–సమీరా, 9వ తరగతి

- డోర్నకల్ కేజీబీవీలో విద్యార్థినులకు శిక్షణ
- 3 నెలలు సెల్ఫ్ డిఫెన్స్ కోర్సు
- ఆసక్తిగా నేర్చుకుంటున్న విద్యార్థినులు

డోర్నకల్, జనవరి 1: బాలికలు చదువుతో పాటు ఆపదలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే ఎంతో అవసరమని ప్రభుత్వం భావించింది. అందు కోసం ట్రైనర్లతో విద్యార్థినులకు కరాటే నేర్పిస్తున్నారు. డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని రాజు తండాలో కేజీబీవీలో కరాటే తరగతులు నిర్వహిస్తున్నారు.

కేజీబీవీలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు 292 మంది విద్యార్థినులు కరాటేలో శిక్షణ పొందుతున్నారు. కరాటే శిక్షణ మూడు నెలలు వరకు కొనసాగించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ప్రతి రోజూ సాయంత్రం ఉపాధ్యాయురాలి పర్యవేక్షణలో విద్యార్థినులు గంట సేపు కరాటే నేర్చుకుంటున్నారు. బాలికలు వివిధ అంశాల్లో ఎదురయ్యే ఘటనలపై ఆత్మ రక్షణ కోసం మెళకువలు కరాటే మాస్టర్ నేర్పిస్తున్నారు. విద్యార్థినులకు ఆత్మ రక్షణ, శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం తదితర విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. కరాటే శిక్షణ విద్యార్థినుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుంది. చదువుతో పాటు విద్యార్థినులకు కరాటేలో శిక్షణ ఇవ్వడంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

స్వీయ రక్షణకు కరాటే అవసరం..

ఆపదను ధైర్యంగా ఎదుర్కొనేందుకు కరాటే ఉపయోగపడుతుంది. ఒంటరి వారమన్న భయాన్ని దరి చేరనివ్వదు. స్వీయ రక్షణకు కరాటే అవసరం. పాఠశాలలో గంట పాటు కరాటే నేర్పిస్తున్నారు.

–విద్యార్థిని దీపిక, 8వ తరగతి

చేతిలో ఆయుధం ఉన్నట్లే..

మా పాఠశాలలో ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్పిస్తున్నారు. ప్రతి రోజు సాయంత్రం కరాటే మాస్టర్ మెళకువలు చెబుతున్నారు. మాకు మేము ఎలా రక్షించుకోవాలో సూచిస్తున్నారు. కరాటే వస్తే చేతిలో ఆయుధం ఉన్నట్లే.

–నందిని, 9 వ తరగతి